క్లుప్తంగా

రూ.5.50 లక్షలతో యాగశాల నిర్మాణం



నీలమణిదుర్గ ఆలయంలో నిర్మించిన యాగశాల

పాతపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవమైన పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి ఆలయంలో నూతన యాగశాల, కుంకుమ పూజ మండపం నిర్మాణం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఈఓ టి.వాసుదేవ రావు ఆదివారం తెలిపారు. అనకాపల్లికి చెందిన వై.మోహన్‌రావు సుమారు రూ.5.50 లక్షలతో యాగశాల నిర్మాణం చేస్తున్నారన్నారు. దాదాపు 90 శాతం పూర్తయిందని, ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని ఈఓ తెలిపారు.

పరీక్షల కిట్లు పంపిణీ



కిట్లు అందజేసి ఆశీర్వదిస్తున్న సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు లింగరాజు

ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేట కేజీబీవీలోని పదో విద్యార్థులకు పరీక్షల కిట్లును భగవాన్ సత్యసాయి సేవా సంస్థల సభ్యులు పంపిణీ చేసి ఆశీర్వాదం ఆదివారం తెలిపారు. లక్ష్మీనర్సుపేట గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు. సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షుడు ఎన్ని లింగరాజు మాస్టార్, జిల్లా గ్రామ సేవ ఇన్‌చార్జి ఎం.రవీంద్రబాబు, డాక్టర్ పి.తాతయ్యలు, జోనల్ కన్వీనర్ ఎం.జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా కళాశాల మైదానం అభివృద్ధి



కళాశాల మైదానంలో పనులు నిర్వహిస్తున్న దృశ్యం

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇప్పటికే కళాశాలను నాడు–నేడు పథకంలో భాగంగా రూ.1.26 కోట్లతో అభివృద్ధి చేయగా.. ఇప్పుడు కళాశాల మైదానాన్ని రూ.10 లక్షలతో అభివృద్ధి చేస్తున్నారు. వారం క్రితమే పనులను పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య ప్రారంభించిన విషయం విదితమే. వర్షం పడితే మైదానంలో నీరు నిల్వ అయి క్రీడాకారులు, వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడేవారు. వీరి విజ్ఞప్తి మేరకు కృష్ణచైతన్య కృషితో రూ.10 లక్షలు పంచాయతీ నిధులు సర్పంచ్ బూరల్లి శంకర్ మంజూరు చేశారు. ప్రస్తుతం అవసరమైన మట్టిని తరలించి మైదానంలో వేస్తున్నారు. చదును చేసి మైదానం అంతా ఒకేలా ఉండేలా పనులు చేస్తున్నారు. దీంట్లో భాగంగా రన్నింగ్ ట్రాక్ కూడా వేస్తామని సర్పంచ్ తెలిపారు.

పరామర్శ..



పడాల శ్రీను కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: మండలంలోని సుందరాడ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పడాల శ్రీను తల్లి ఇటీవల మృతి చెందారు. శ్రీను కుటుంబాన్ని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ సభ్యుడు ఎండయ్య, కోప్షన్ సభ్యుడు భాస్కరదాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు, సర్పంచ్ భాస్కరరావు, ఎంపీటీసీ సలాన చిట్టి, మండల నాయకుడు ఉదయ్‌కుమార్, జయమునిరావు, రామరాజు తదితరులు ఉన్నారు.

100 రోజుల ఉపాధి కల్పనే లక్ష్యం



చాపరలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు

మెళియాపుట్టి: మండలంలో ఉపాధి పథకం ద్వారా అత్యధిక కుటుంబాలకు 100 రోజుల పనిదినాల కల్పనలో భాగంగా ఆదివారం సైతం పనులు కల్పించామని ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి తెలిపారు. పనికి దరఖాస్తు చేసుకున్న ప్రతీ కుటుంబానికి మార్చి ఆఖరులోగా 100 రోజులు పని దినాలు కల్పించాలనే ధ్యేయంతో పథక సంచాలకుల ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని వేతనదారులకు పనులు కల్పించామన్నారు. దీనిద్వారా అత్యధిక కుటుంబాలకు 100 రోజులు పనులు కల్పించి వేతనాలు అందించడానికి కృషి చేశామన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దాం



పొందూరు: ఎన్నికల ప్రచారం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి
- స్పీకర్ తమ్మినేని సీతారాం, పలువురు ప్రజాప్రతినిధులు



కొత్తూరు: దిమిలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: కటకమయ్యపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్

పొందూరు: సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలను పెంచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని స్పీకర్ తమ్మినేని సీతారాం కోరారు. పొందూరు పంచాయతీలోని పార్వతీనగర్ కాలనీతోపాటు వివిధ వీధుల్లో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి కోరారు. మన రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్లీ జగన్‌మోహన్ రెడ్డినే గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల రారామారావు (లక్ష్మణరావు), ఎంపీపీ కిల్లి ఉషారాణి, పప్పల రాధాకృష్ణ, కిల్లాన సూర్యారావు, బండారు ప్రతాప్‌కుమార్, బాడాన సునీల్‌కుమార్, గుడ్ల మోహన్, పిట్టా రాధ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో జోరుగా..

కొత్తూరు: మండలంలోని దిమిలి, రాయల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, పార్టీ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లలో ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా ఎంత మొత్తం లబ్ధి చేకూర్చారో కరపత్రాలను అందజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. రాయల సర్పంచ్ జాన కమ్మ, ఎంపీటీసీ సభ్యుడు వనము లక్ష్మీనారాయణ, సర్పంచ్ పెదకోట సాదుబాబు, మాజీ సర్పంచ్ సొంట్యాన జనార్దనావు, పీఏసీఎస్ డైరెక్టర్ గార రాజులునాయుడు, ఏఎంసీ డైరెక్టర్ సారిపల్లి హరి, సేపాన అశోక్ కుమార్, పాగిరి గోపాలు, పి.నాయుడు, బొమ్మాలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

బూర్జ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్పీకర్ తమ్మినేని సీతారాంను ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ కోరారు. మండలంలోని కటకమయ్యపేట, తమ్మినాయుడుపేట గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామంలో తత్రన్న కొండపై ఉన్న విష్ణుమూర్తి దేవాలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణ మూర్తి, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్, మండల కన్వీనర్ల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, సర్పంచ్ మూడడ్ల సుదీప్త, పీఏసీఎస్ డైరెక్టర్ వి.గోవిందరావు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సామూహిక ఉపనయనాలు



నరసన్నపేటలోని వెంకటేశ్వరాలయంలో కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక ఉపనయనాల కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన 156 మంది శివ మతస్తులు ఉపనయనాలు స్వీకరించారు. సందర్భంగా యువకులకు, వారి బంధువులకు కళింగ వైశ్య సంఘం సౌకర్యాలు కల్పించింది. గురువు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఐదుగురు అర్చకుల బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం ప్రతినిధులు ఊణ్ణ పెద్దబాబు, పొట్నూరు రామసోమేశ్వర గుప్త, పొట్నూరు నీలం, పొట్నూరు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

- నరసన్నపేట

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



సారవకోట: సారవకోట జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన బెంచీలు



నరసన్నపేట: ఉర్లాం సెంటర్లో బెంచీలపై నంబర్లు వేస్తున్న ఉపాధ్యాయులు



పాతపట్నం: పాతపట్నం బ్రిడ్జి స్కూల్‌లో బెంచీలపై నంబర్లు వేస్తున్న ఉపాధ్యాయురాలు

సారవకోట: సారవకోట, బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోమవారం నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సారవకోట, అలుదు, చిన్నకిట్టాలపాడు ఉన్నత పాఠశాలలు, సవరబొంతు ఆశ్రమ పాఠశాల, నవతేజ పాఠశాల నుంచి 276 మంది విద్యార్థులు, బుడితి ఉన్నత పాఠశాలలో 204 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాల్లో బెంచీలు, మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించినట్లు ఎంఈఓ రమణ తెలిపారు.

ఐదు కేంద్రాల్లో..

నరసన్నపేట: మండలంలో 1,253 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయనున్నారు. ఐదు కేంద్రాలు ఏర్పాటు చేశామని నరసన్నపేట ఎంఈఓ శాంతారావు తెలిపారు. ఉర్లాం, సెంట్ క్లారెట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నారాయణా స్కూల్లోని రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఉర్లాం కేంద్రంలో లుకలాం, బాడాం ఉన్నత పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాస్తారు. మాకివలసకు చెందిన విద్యార్థులు పోలాకి మండలం ఈదులవలస కేంద్రంలో, మడపాం విద్యార్థులు శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురంలో, సుందరాపురం స్కూల్ విద్యార్థులు జలుమూరు మండలం తిమడాంలో పరీక్షలు రాస్తారని ఎంఈఓ తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

373 మంది..

హిరమండలం: మండలంలో 373 మంది పదో తరగతి పరీక్షలు రాయనున్నట్లు ఎంఈఓ తెలిపారు. హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 146 మంది, కేజీబీవీ 49 మంది, తంప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 35 మంది, భగిరధిపురం 30 మంది, గులుమూరు 39 మంది, అవలంగి 48 మంది, సన్ స్కూల్ 16 మంది, శాంతినికేతన్ ప్రైవేట్ స్కూల్ నుంచి 10 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

794 మంది..

పాతపట్నం: మండలంలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో 794 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఎంఈఓ బొయిన శ్రీధర్ తెలిపారు. పాతపట్నంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో (బ్రిడ్జి) రెండు పరీక్ష కేంద్రాలు, ప్రభుత్వ మోడల్ స్కూల్, తెంబూరు, పెద్దసీది, కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఎన్నికల కోడ్ పక్కాగా అమలు



నరసన్నపేట: తొలగించిన ఫ్లెక్సీలను ట్రాక్టర్‌పై తరలిస్తున్న పంచాయతీ సిబ్బంది



హిరమండలం: మండల పరిషత్ కార్యాలయంలో పోస్టర్లను తొలగిస్తున్న సిబ్బంది

సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. కోడ్ అమలుకు అధికారులు చురుగ్గా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న ఫ్లెక్సీలను ఆదివారం తొలగించారు. కార్యాలయాల్లో ఉన్న పీఎం, సీఎం చిత్రపటాలను తీసివేశారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: కొత్తూరులో బ్యానర్లను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది



నరసన్నపేట: విగ్రహానికి ముసుగు వేస్తున్న సిబ్బంది



సారవకోట: సారవకోటలో ఫ్లెక్సీలు తొలగిస్తున్న దృశ్యం

మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం



గ్రామస్తులతో ఎంపీపీ, నాయకులు

నరసన్నపేట: రానున్న ఎన్నికల్లో కంబకాయ నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌కు అత్యధిక మెజార్టీ ఓట్లు పడేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ ఆరంగి మురళి కోరారు. గతంలో ఇక్కడ 187,49 ఓట్లు మెజార్టీ వచ్చిందని, ఈ సారి అంతకు మించి ఓట్లు రావాలన్నారు. ఆదివారం మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా కంబకాయలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతు రామారావు, పొన్నాన దాలినాయుడు, రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, బగ్గు రమణయ్య, పాగోటి విష్ణువర్ధన్, పాగోటి భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిరుల ఎల్లమ్మ జాతర



పాతపట్నం: కొరసవాడలో ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద క్యూలో భక్తులు

సిరుల పోతన్న, ఎల్లమ్మల జాతర పలు గ్రామాల్లో ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు తీర్చుకుని పోతన్న, ఎల్లమ్మలకు ప్రత్యేక పూజలు చేపట్టారు. జాతరకు వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు, ఆయా గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



సరుబుజ్జిలి: వీరభద్రాపురంలో సిరుల పోతన్న జాతరలో పాల్గొన్న భక్తులు



ఎల్.ఎన్.పేట: సిరుల ఎల్లమ్మలకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



హిరమండలం: పూజలందుకుంటున్న సిరుల పోతన్న, ఎల్లమ్మ తల్లి దేవతలు



మెళియాపుట్టి: చాపరలో ఎల్లమ్మ తల్లి దర్శనానికి బారులు తీరిన భక్తులు



హిరమండలం: ఎల్లమ్మకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మహిళా ఓటర్లే అధికం

సారవకోట: మే 13న జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మండలంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మండలంలో 43,736 మంది ఓటర్లు ఉండగా.. మహిళలు 21,977 మంది, పురుషులు 21,757 మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు తమ ప్రాధాన్యతను చాటుకోనున్నారు.

విశ్వ కల్యాణ భవన్ ప్రారంభం

హిరమండలం: ప్రశాంత జీవనమే ప్రజాపీత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ముఖ్య లక్ష్మణమని మౌంట్‌అబూ రాజస్తాన్ మోటివేషన్ స్పీకర్ రాజయోగి బ్రహ్మకుమారీ రూపేష్ బాయిజీ అన్నారు. హిరమండలంలో సుమారు కోటి రూపాయలతో రాజయోగా శిక్షణ అందించేందుకు నూతనంగా నిర్మించిన విశ్వ కల్యాణ భవన్‌ను ఆదివారం ప్రారంభించారు. రాజయోగంతో అందరికీ సుఖసంతోషాలు కలుగుతాయన్నారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలన్నారు. బ్రహ్మకుమారీలు పూర్ణకళశాలతో హిరమండలం అలికాం–బత్తిలి ప్రధానరహదారిగుండా పరమశివుడిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం

సరుబుజ్జిలి: ఆధ్యాత్మిక చింతన జీవితంలో ఒక భాగం కావాలని రొట్టవలస శ్రీరామానందాశ్రమం వ్యవస్థాపకుడు తొత్తడి వెంకటరమణస్వామి తెలిపారు. ఆశ్రమం ఆవరణలో ఆదివారం సత్సంగం నిర్వహించారు. ఆశ్రమానికి భగవద్గీత, మహాభాగవతం, రామాయణం గ్రంథాలను అందించిన గ్రామానికి చెందిన గోక అప్పయ్యను సత్కరించారు. హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. సత్సంగంలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్డి శాంతికి అభినందన



ఎమ్మెల్యే రెడ్డి శాంతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎల్.ఎన్.పేట: వైఎస్సార్‌సీపీ నుంచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రెడ్డి శాంతిని గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు పిలుపునిచ్చారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని ఆదివారం పాతపట్నంలో కలిసి అభినందించారు. 2024 ఎన్నికల్లో మరోసారి పోటీకి సిద్ధం అవుతున్న రెడ్డి శాంతి విజయం మనందరి విజయంగా భావించి పని చేయాలన్నారు. లక్ష్మీనర్సుపేట పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు లోచర్ల మల్లేశ్వరావు, ఈగల చిన్నారావు, ఎర్ర జానార్దన, ముద్దాడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.